


# తీర్పు

**యేసయ్య నామమునకు మహిమ కలుగును గాక!**

**మూలవాక్యం: ప్రకటన 6:10** వారు- నాథా, సత్యస్వరూపీ, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూ నివాసులకు ప్రతిదండన చేయకయు ఉందువని బిగ్గరగా కేకలువేసిరి.

**ఒక వివాద విషయమై ఇద్దరు వ్యక్తుల వాదోప వాదములు జరిగిన తర్వాత ఎవరిది తప్పో, ఎవరిది ఒప్పో తెలియ చెప్పటాన్ని తీర్పు అంటారు.**

## I. తీర్పు ఎవరికి?

1. **సర్వలోకమునకు: ఆది 18:25** ఆ చొప్పున చేసి దుష్టులతో కూడ నీతిమంతులను చంపుట నీకు దూరమవును గాక నీతిమంతుని దుష్టునితో సమముగా .ఎంచుట నీకు దూరమవు గాకసర్వలోకమునకు తీర్పు తీర్చువాడు . న్యాయము చేయడా అని చెప్పినప్పుడు.
2. **మనుష్యులకు: సామెత 29:26** అనేకులు ఏలువాని దయ కోరుచుందురు **మనుష్యులను తీర్పు తీర్చుట** యెహోవా వశము.
3. **అందరికి: యూదా 1:14** ఆదాము మొదలుకొని యేడవ వాడైన హనోకు కూడ వీరిని గూర్చి ప్రవచించి యిట్లనెను ఇదిగో **అందరికిని తీర్పు తీర్చుటకును**, వారిలో భక్తి హీనులందరును భక్తిహీనముగా చేసిన వారి భక్తిహీన క్రియలన్నిటిని గూర్చియు
4. **అవిశ్వాసులకు: యోహాను 3:18** ఆయనయందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు; విశ్వసింపనివాడు దేవుని అద్వితీయ **కుమారుని నామమందు విశ్వాస ముంచలేదు** గనుక వానికి ఇంతకు మునుపే **తీర్పు తీర్చబడెను.**
5. **లోకమునకు:1 కొరింథీ 6:2 పరిశుద్ధులు లోకమునకు తీర్పు** తీర్చుదురని మీరెరుగరా? మీ వలన లోకమునకు తీర్పు జరుగ వలసి యుండగా, మిక్కిలి అల్ప మైన సంగతులను గూర్చి తీర్పు తీర్చుటకు మీకు యోగ్యత లేదా?
6. **దేవదూతలకు: 1 కొరింథీ 6:3** మనము **దేవదూతలకు తీర్పు** తీర్చుదుమని యెరుగరా? ఈ జీవన సంబంధమైన సంగతులను గూర్చి మరి ముఖ్యముగా తీర్పు తీర్చవచ్చును గదా?
7. **బోధకులకు: యాకోబు 3:1** నా సహోదరులారా, **బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు** పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి
8. **కోట్ల కొలది మనుష్యులకు: దానియేలు 7:10** అగ్నివంటి ప్రవాహము ఆయనయొద్దనుండి ప్రవహించుచుండెను. వేవేలకొలది ఆయనకు పరిచారకులుండిరి; **కోట్లకొలది మనుష్యులు ఆయనయెదుట నిలిచిరి, తీర్పుతీర్చుటకై** గ్రంథములు తెరువబడెను.
9. **ఐగుప్త దేవతలకు:నిర్గమ 12:12** ఆ రాత్రి నేను ఐగుప్తుదేశమందు సంచరించి, ఐగుప్తుదేశమందలి మనుష్యులలోనే గాని, జంతువులలోనే గాని తొలి సంతతియంతయు హతము చేసి, **ఐగుప్తు దేవతలకందరికిని తీర్పు తీర్చెదను;** నేను యెహోవాను.

10. **భూలోకానికి: కీర్తన82:8 దేవా** లెమ్ము, భూమికి తీర్పు తీర్చుము అన్యజనులందరు నీకే స్వాస్థ్యముగా ఉందురు.

11. **పరలోకానికి: యోబు21:22** ఎవడైనను దేవునికి జ్ఞానము నేర్పునా?పరలోకవాసులకు ఆయన తీర్పు తీర్చును గదా.

## II. తీర్పు ఎవరితో ప్రారంభం?

**తీర్పు దేవుని ఇంటి యొద్ద ఆరంభమగును: 1 పేతురు 4:17 తీర్పు దేవుని ఇంటి యొద్ద ఆరంభమగు కాలము వచ్చి యున్నది**; అది మన యొద్దనే ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతియేమవును?

**హెబ్రీ 3: 6** అయితే క్రీస్తు కుమారుడై యుండి, ఆయన యింటి మీద నమ్మకముగా ఉన్నాడు; ధైర్యమును నిరీక్షణ వలని ఉత్సాహమును తుద మట్టుకు స్థిరముగా చేపట్టిన యెడల **మనమే ఆయన యిల్లు.**

## III. దేవుని తీర్పు ఎలా ఉంటుంది?

1. **ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు: రోమా 11:33** ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; **ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్య ములు**; ఆయన మార్గములెంతో అగమ్యములు.
2. **కఠినమైన తీర్పు: యాకోబు 3:1** నా సహోదరులారా, **బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు** పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి.
3. **న్యాయమైన తీర్పు: కీర్తన 76:9** దేశములో శ్రమనొందిన వారినందరిని రక్షించుటకై **న్యాయపు తీర్పు**నకు దేవుడు లేచినప్పుడు భూమి భయపడి ఊరకుండెను.
4. **సత్యమైన, న్యాయమైన తీర్పు: ప్రకటన 16:7** అందుకు అవును ప్రభువా, దేవా, సర్వాధికారీ, నీ **తీర్పులు సత్యములును న్యాయములునై** యున్నవని బలిపీఠము చెప్పుట వింటిని.
5. **విధింపబడిన తీర్పు: కీర్తన 149:9 విధింపబడిన తీర్పు** వారిమీద నడుపుటకును వారి చేతిలో రెండంచులుగల ఖడ్గమున్నది.స్తుతించుడి యెహోవాను యిదే ఘనత భక్తులకందరికి ఆయన .
6. **కనికరములేని తీర్పు: యాకోబు 2:3** కనికరము చూపనివాడు కనికరములేని తీర్పు పొందును; కనికరము తీర్పును మించి అతిశయ పడును.
7. **ధర్మశాస్త్రానుసారమైన తీర్పు: రోమా 2:11,12** దేవునికి పక్షపాతము లేదుధర్మశాస్త్రము లేక పాపము చేసిన . వారందరు ధర్మశాస్త్రము లేకయే నశించెదరు; ధర్మశాస్త్రము కలిగినవారై పాపము చేసిన వారందరు ధర్మశాస్త్రానుసారముగా తీర్పు నొందుదురు.

## IV. మనము ఎలాంటి తీర్పు తీర్చాలి?

1. **సత్యమును అనుసరించి తీర్పు: జెకర్యా 7:9** సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చియున్నాడు **సత్యము ననుసరించి తీర్పు తీర్చుడి**, ఒకరియందొకరు కరుణా వాత్సల్యములు కనుపరచుకొనుడి.




2. **సమాధానకరమైన న్యాయమునుబట్టి తీర్పు: జెకర్యా 8:16** మీరు చేయవలసిన కార్యము లేవనగా, ప్రతివాడు తన పొరుగు వానితో సత్యమే మాటలాడవలెను, సత్యమునుబట్టి సమా ధానకరమైన న్యాయమునుబట్టి మీ గుమ్మములలో తీర్పు తీర్చవలెను.
3. **నీతిని బట్టి తీర్పు: యెషయా 11:4** కంటి చూపునుబట్టి అతడు తీర్పుతీర్చడు తాను వినుదానినిబట్టి విమర్శచేయడు **నీతినిబట్టి బీదలకు తీర్పుతీర్చును** భూనివాసులలో దీనులైనవారికి యథార్థముగావిమర్శ చేయును తన వాగ్దండము చేత లోకమును కొట్టును తన పెదవుల ఊపిరిచేత దుష్టులను చంపును.

## V. ఎలాంటి తీర్పు తీర్చ కూడదు:

1. **న్యాయము విడిచి: నిర్గమ 23:6** దరిద్రుని వ్యాజ్యెములో న్యాయము విడిచి తీర్పు తీర్చకూడదు.
2. **అన్యాయపు తీర్పు: లేవి 19:15** అన్యాయపు తీర్పు తీర్చకూడదు, బీదవాడని పక్ష పాతము చేయకూడదు, గొప్పవాడని అభిమానము చూపకూడదు; న్యాయమునుబట్టి నీ పొరుగువానికి తీర్పు తీర్చవలెను.
   **లేవి 19:35** తీర్పు తీర్చునప్పుడు కొలతలోగాని తూనికెలోగాని పరిమాణములోగాని మీరు అన్యాయము చేయకూడదు.
3. **ఒకనికొకడు తీర్పు: రోమా 14:13** కాగా మనమిక మీదట ఒకనికొకడు తీర్పు తీర్చకుందముఇదియు . గాక, సహోదరునికి అడ్డమైనను, ఆటంకమైనను కలుగ జేయకుందుమని మీరు నిశ్చయించుకొనుడి.

## VI. యేసయ్య పొందిన అన్యాయపు తీర్పు:

**యెషయా 53:8** అన్యాయపు తీర్పునొందిన వాడై అతడు కొనిపోబడెను. అతడు నా జనుల యతిక్రమమును బట్టి మొత్తబడెను గదా . సజీవుల భూమిలోనుండి అతడు కొట్టి వేయబడెను. అయినను అతని తరము వారిలో ఈ సంగతి ఆలోచించిన వారెవరు?

## VII. తీర్పు ఎవరికి లేదు:

**యోహాను 3:18 ఆయన యందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు**; విశ్వసింపని వాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాస ముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను.

**హెచ్చరిక:**

**ద్వితీ 27:19** పరదేశికేగాని, తండ్రిలేని వానికే గాని, విధవరాలికే గాని న్యాయము తప్పి తీర్పు తీర్చువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు ఆమేన్ అనవలెను.